
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 11 అక్టోబర్ 2024 11 పేజీలు




# ఒక్కేసి పువ్వేసి చందమామ..







- మది నిండా.. పూల పండుగ
- వెళ్లిరా గౌరమ్మ.. మళ్ళీ రావమ్మా
- అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జాములాయే చందమామ అంటూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్లలో పువ్వు పువ్వు పేర్చి బతుకమ్మను తీర్చి.. పసుపు గౌరమ్మ పెట్టి ఉయ్యాల పాటలు పాడి సందడిగా బతుకమ్మ సంబరాలను నిర్వహించగా, చిన్నారులు ఉత్సాహంగా పాలుపం చుకున్నారు. రంగురంగుల పువ్వులను పళ్లెంలో అలంకరించి, పసుపుతో గౌరమ్మ చేసి పూజలు చేశారు.

(వివరాలు లోపలి పేజీల్లో)











నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శుక్రవారం 11 అక్టోబర్ 2024



## సింగరేణి సంస్థ ఉజ్వల భవిష్యత్తు బాధ్యత ఉద్యోగులదే

**- ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్య నారాయణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఉజ్వల భవిష్యత్తు బాధ్యత ఉద్యోగులదే పై ఉందని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో వకీల్ పల్లి గని ఉద్యోగులకు ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర అనే అంశంపై అవగాహన, కంపెనీ యొక్క స్థితిగతులు విధినిర్వహణలో ఉద్యోగులు గమనించవలసిన విషయాలపై ఆర్జీ-2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ కంపెనీ యొక్క స్థితిగతులను, ఎల్ఈడి స్క్రీన్ పైన మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మన సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ సలహాలు సూచనలననుసరించి ఉద్యోగులకు సింగరేణి సంస్థ స్థితి గతులను వివరించి వారి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని సంస్థ పురోభివృద్ధికై చేయవలసిన భాద్యతలను గుర్తు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అని ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సభ్యుల వివరాల ప్రకారం సంస్థ ముందుకు సాగాలంటే విద్యావంతులైన ఉద్యోగులు యంత్రాల పని గంటలు పెంచుకొని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని వారు కోరారు. అనంతరం ఉద్యోగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమాలలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎంలు వేణుగోపాల్, శ్యామ్ ప్రసాద్, వకీల్ పల్లి గని ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

**- పెద్దపల్లి ఏసీపీ జి కృష్ణ**

**సూర్య, కాల్వశ్రీరాంపూర్**



మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పెద్దపల్లి ఏసీపీ జి కృష్ణ పేర్కొన్నారు. గురువారం మావోయిస్టు అగ్రనేత కంకణాల రాజిరెడ్డి స్వగ్రామం మండలంలోని కిష్టంపేట్‌లో నివాసముంటున్న రాజిరెడ్డి మాతృమూర్తి కంకణాల వీరమ్మను పరామర్శిం చారు. ఆమె ఆరోగ్య, యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆనంత`రం ఆమెకు పండ్లు, బియ్యము, హార్థిక సహాయము, చీరే అందజేశారు. ఈసందర్భంగా ఏసీపీ జి కృష్ణ మాట్లాడుతూ వీరమ్మ తన కొడుకు రాజిరె డ్డిపై బెంగతో మానసికంగా, ఆరోగ్యంగా ఇబ్బందులు పడుతుండడం బాధాకరమన్నారు. మావోయిస్టులు అందరూ లొంగిపోతుంటే రాజిరెడ్డి అడవిలో ఉండి ఏం సాదిస్తారని, వృద్ధాప్యంలో ఉన్న తల్లి పోషణ కోసమైనా లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవాలన్నారు. ప్రభుత్వ పరంగా ఆవార్డు, రివార్డులు అందించి ఆదుకుంటామన్నారు. రాజన్న ఎక్కడున్నా రావాలి. ఈ సందర్భంగా మావోయిస్టు కంకణాల రాజిరెడ్డి తల్లీ వీరమ్మ రాజన్న ఎక్కడున్నా.. నీవు రావాలి.నాకు ఆరోగ్యం బాగుండడం లేదు. మనకు భూమి ఉంది, జాగ ఉంది, వ్యవసాయం చేసుకొని బతుకుదాం. ఎక్కడ ఉన్నా దా కొడుకా.. అని వేడుకుంది. ఈ కార్యక్రమంలో సుల్తానా బాద్ సీఐ సుబ్బారెడ్డి,కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్, సిబ్బంది తదితరులున్నారు.

## భోజనాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఆర్.జి-3 జి.ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ 2023-24 వ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించినందుకు గాను ఈ నెల 11వ తేదీన ఆర్జీ-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో సింగరేణి సంస్థ ప్రస్తుత స్థితి గతులు, భవిష్యత్తు ప్రణాళికలపై నిర్వహించనున్న అవగాహన కార్యక్రమం తో పాటు, ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు భోజనాల ఏర్పాట్లపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించనున్న అవగాహన కార్యక్రమం, భోజనాల ఏర్పాట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. భోజనాలకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎవరికీ ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీలో రాంలీలకు సన్నాహాలు

**- ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో రాంలీల కార్యక్రమంకు సన్నాహాలు జరుగు తున్నాయి. ప్రతి ఏటా ఈ స్టేడియంలో దసరా ఉత్సవాల సందర్భంగా రావణాసురుని భారీ కటౌట్‌ను బాంబులతో, టపాకాయలతో దహనం చేసి సంబరాలు జరుపుకుంటారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా టిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించేవారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఇక్కడి సింగరేణి ప్రాతినిధ్య సంఘమైన ఐ.ఎన్.టీ.యు.సి యూనియన్ ఆధ్వర్యంలో రాంలీల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. యూనియన్ నాయకులు తమకు తోచిన విధంగా సొంత డబ్బులు పోగు చేసుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు సంస్థ తరపున సహకారాలు అందిస్తున్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్ధిల శ్రీనుబాబు,యూనియన్ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బత్తుల రమేష్,మద్రి ఓదెలు,సత్రం సమ్మయ్య,బుద్దే సదానందం,తాళ్లపల్లి నారాయణ,పెద్ది సమ్మయ్య తదితరులు పనులు పర్యవేక్షిస్తున్నారు. శనివారం రాత్రి స్టేడియంలో దసరా ఉత్సవాల సందర్భంగా రాంలీల కార్యక్రమంలో రావణసురుని భారీ కటౌట్ దహన కార్యక్రమాన్ని చూడడానికి వేలాది మంది ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులతో పాటు రత్నాపూర్, పన్నూరు కల్వచెర్ల, బేగంపేట, నాగపల్లి, లద్నాపూర్ తదితర గ్రామాల నుంచి వేలాది మంది గ్రామస్తులు ఈ కార్యక్రమం తిలకించడానికి వస్తారు.

## రూపు నారాయణపేటకు బస్సు సౌకర్యం

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని రూపు నారాయణ పేట గ్రామానికి నూతన బస్ సౌకర్యాన్ని ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. రూపు నారాయణపేట, గొల్లపల్లి, శానాగొండ, పోత్కపల్లి గ్రామాల మీదుగా సుల్తానాబాద్, జమ్మికుంట వరకు గల గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూపు నారాయణపేట గొల్లపల్లి తదితర గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేదని తెలపడంతో హుజురాబాద్ డిపో అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఇది మహిళలకు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రూప్ నారాయణపేట గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల తో పాటు గుర్తింపు కార్డులను అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ సుమన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహ ప్రతిష్ట

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



గురువారం రోజున కృషి భవన్ వద్ద నూతనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఐ ఎన్ టి యు సి నాయకులు సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, మార్కండేయ, ప్రసాద్ అవినాష్, సారయ్య, నాయక్, రవి, పాల్గొని ప్రసంగించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీ పెరక సంఘం అధ్యక్షుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ పెరక సంఘం అధ్యక్షులు అంకతి శంకరయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పెరక సంఘం నాయకులు బత్తుల రమేష్, దొమ్మటి రవీందర్, బుద్దే ఉదయ్, కందుల సదయ్య, చుంచు కనకయ్య, నరెడ్ల శ్రీనివాసరావు, దుండె రాజేందర్, బుద్ధ శంకరయ్య, కొట్టే భీమయ్య, నాగరాజు, బుద్దే సదానందం తదితరులు సంతాపం వెలిబుచ్చారు. సింగరేణి 10ఏ గని మాజీ ఉద్యోగి అంకతి శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందగా, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కేంగర్ల మల్లయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వెలిబుచ్చారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య ఓదెల**

మండలంలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించారు. రకరకాల పువ్వులతో చిన్న పెద్ద అంతా చేరి ఎంతో అందంగా, విభిన్న రూపాల్లో పేర్చిన బతుకమ్మలను గ్రామాల్లోని ఆలయాల వద్ద, విద్యుత్ దీపాలతో అలంకరించిన గ్రామ కూడళ్లలో నిలిపి ఆనందంతో పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పోయిరా గౌరమ్మ పోయి రావమ్మ అంటూ చెరువులు, వాగుల వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో బతుకమ్మల నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. నిమజ్జనం ప్రాంతాల్లో లైటింగ్ తదితర ఏర్పాట్లను గ్రామ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేయగా, స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహించారు.

**అకాల వర్షంతో ఇబ్బందులు పడిన మహిళలు**

మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షం బతుకమ్మ వేడుకలకు ఆటంకం కలిగించింది. బతుకమ్మల నిలిపి మహిళలు ఆడుకునే సమయంలో హఠాత్తుగా వర్షం రావడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు.

## బతుకమ్మ ప్రత్యేక గీతం ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో రూపొందించిన బతుకమ్మ ప్రత్యేక గీతాన్ని సింగరేణి సీఎండీ నూనావత్ ఎన్.బలరామ్ ఆవిష్కరించారు. బతుక మ్మ ఔన్నత్యాన్ని తెలిపేలా అద్భుతమైన గీతాన్ని రాసిన ప్రజా కవి, సింగరేణి ఉద్యోగి జయరాజ్‌ను ఆయన అభినం దించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలు వెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా బతుకమ్మ సంబు రాలకు యాజమాన్యం విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్), సీపీఆర్వో ఎస్.డి.ఎం.సుభాని పాల్గొన్నారు.

## బతుకమ్మలను ఆటంకం కలిగించిన వర్షం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణలో అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగకు గురువారం ఆటంకం కలిగించింది. రామగిరి, కమాన్పుర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఒక్కసారి భారీ వర్షం పడడంతో మహిళలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గతవారం రోజులుగా ఎండా కాలం మాదిరిగా ఎండలు కొడుతున్న క్రమంలో ఒకేసారి బతుకమ్మ పండుగ ఆఖరు రోజు సాయంత్రం వర్షం కురిసింది. సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమ దేవి స్టేడియంలో యాజమాన్యం ముస్తాబు చేయగా భారీ వర్షం మూలంగా బురదమయం అయింది. దీంతో పక్కనే ఉన్న బాస్కెట్ బాల్ కోర్ట్ మీద బతుకమ్మ ఆడిపించడం జరిగింది. సెంట`నరీ కాలనీ, రత్నాపూర్, కల్వచెర్ల, పన్నూర్, నాగేపల్లి, బేగంపేట, రాజాపూర్, లద్నాపూర్, రామయ్యపల్లి గ్రామాలలో ఎంతో ఉత్సహంగా బతుకమ్మ సంబరాలు జరుపుకుంటామని అనుకున్న మహిళలను వర్షం పరేషాన్ చేసింది.

# గౌడ కులస్తుల ప్రాణ రక్షణ ధ్యేయంగా కాటమయ్య రక్షక కవచాలు

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ ప్రభుత్వం బిసి సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో రూపకల్పన చేసిన కాటమయ్య రక్షక కవచాలను చొప్పదండిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా గీత కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ జీవన విధానంలో కుల వ్యవస్థకు ప్రాముఖ్యత ఎంతో ఉందని, అన్ని కులవృత్తు ల్లోకెల్లా అత్యంత ప్రమాదకరమైన వృత్తి గౌడ కులస్తులదే అన్నారు. వాతావరణం అనుకూ లించిన లేకున్నా కుటుంబ పోషణ కోసం ఇంటి నుంచి బయల్దేరి మళ్ళీ తిరిగి వచ్చేవరకు భార్యా పిల్లలు భయం భయంతో ఎదురుచూసే వృత్తిని ఎంచుకున్న గౌడన్నల ధైర్యాన్ని మెచ్చుకోక తప్పదన్నారు. ఇంతటి భయంకర పరిస్థితుల్లో ఉన్న గౌడ కులస్తులను, వారి వృత్తిని కాపాడే ప్రయత్నంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనలతో కాటమయ్య రక్షక కవచాలను రూపొందించడం జరిగిందన్నారు. ప్రజా ప్రభు



త్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదట గౌడ కులస్తుల సంక్షేమమే ధ్యేయంగా ఈ ఆలోచన చేయడం నిజంగా శుభపరిణామమన్నారు. మొదటి విడతగా వచ్చిన వారికి అర్హులకు అందిస్తున్నామని తర్వాత అందరికీ అందేలా చర్యలు చేపడతామన్నారు. రానివారు ఎవరూ అధైర్య పడాల్సిన పని లేదని చొప్పదండి నియోజకవర్గంలో ఈ వృత్తికి అంకితమైన ప్రతీ ఒక్కరికీ రక్షక కవచం అందించే బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిం డెంట్ శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి పూర్ణ, ఎక్సైజ్ సిఐ అశోక్, తహసీల్దార్ నవీన్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,నాయకులు పురం రాజేశం,ముద్దం తిరుపతి, మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావు రపు రాములు, బొడిగె నందయ్య, పంతంగి ప్రభాకర్, బొడిగె హన్మంతు,రంగు వెంకటేశం, పంతంగి పర్శరాం, అడ్డగుంట శంకరయ్య, పొన్నం లచ్చయ్య, బుర్ర మల్లేశం, కోటగిరి తిరుపతి, బొడిగే శ్రీనివాస్, మునిగాల అంజయ్య, బోడిగే రవి, బుర్ర మల్లిఖార్జున్, బత్తిని నగేష్, బొడిగె ఎల్లయ్య, పెరుమాండ్ల వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కరీంనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్ దంపతుల జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



బొమ్మకల్ గ్రామంలో పురమల్ల శ్రీనివాస్-లలిత జన్మదినాని పురస్కరిం చుకొని యువజన కాంగ్రెస్ స్పోక్ పర్సన్ గట్టు ప్రశాంత్ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి పూల బొక్ ఇచ్చి శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తేపడం జరిగింది. అదే విధంగా పురమల్ల శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు రక్త దానం చేయండి-ప్రనదాత కండి అనే కార్యక్రమం మంచికట్ల శ్రీనివాస్ నిర్విహించిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో గట్టు ప్రశాంత్, పురమల్ల శ్రీనివాస్ అభిమానులు, కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్కొని బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది.గట్టు ప్రశాంత్ మాట్లాడుతూ పురమల్ల శ్రీనివాస్ లలిత నిండునురెళ్ళు సుఖశాంతులతో జీవించాలని. గత కొన్ని సంత్సరాలుగా ప్రజాశేత్రంలో ఉన్నారని ఇంకా ప్రజలకు సేవ చేసే అదురుష్ఠం ఆ భగం తుడు ఇవాలని కొనియాడారు. భవిషత్‌లో ఇంకా ఉన్నత పదవులు అనుభ వించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోసఫ్ రెడ్డి, కపిల్, వాజిద్, శ్రీకాంత్, సిరాజ్, ఫహద్, శ్రవణ్,హరీష్,ఇమ్రాన్, అహమద్, సంతోష్, అఫ్జల్,రాజు, శ్రీనివాస్,సతీష్ తదితరులు పాల్కొనరు.

## ఘనంగా పురుమల్ల దంపతుల పుట్టిన రోజు వేడుకలు

**- స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ వారి సతీమణి బొమ్మకాల్ మాజీ సర్పంచ్ లలితా జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా బొమ్మకల్ లోని శివాజీనగర్‌లో స్పందన యువసేన స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించినారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ యువకులు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రణాధతలు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



## తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ పండుగ అని, బతుకమ్మ సంబు రాలను వాడవాడన మహిళలందరూ ఆనందోత్సా హాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీం నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.గురువారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళామణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలని ఆకాంక్షిం చారు. ప్రకృతి, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి, సంప్రదా యాల్లో ప్రత్యేకతను చాటుకుందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాలు సమష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ ఒక్క తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమ న్నారు. మహిళలు, ప్రజలంతా బతుకమ్మ, దసరా ఉత్సవాలను గ్రామగ్రా మాన వైభవంగా జరుపుకోవాలని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బతుకమ్మల నిమజ్జనం సందర్భాంగా మహిళలు తగిన జాగ్రతలు పాటించాలని ఆయన సూచించారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గన్నేరువరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుల్లెల జగన్ మోహన్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగా ణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బతుకమ్మ అంటే కవితమ్మ, కవితమ్మ అంటే బతుకమ్మ అనే విధంగా ప్రచారం నిర్వహించి ఇప్పుడు బిఆర్ఎస్ అధికారం కోల్పోయినాక బతుకమ్మ పండుగ సంబరాల ప్రచారం గ్రామ గ్రామాన ఎందుకు నిర్వహించట్లేదని పుల్లెల జగన్మోహన్ ప్రశ్నించారు. ఢిల్లీలో అక్రమ సారా దందా కేసులో అరెస్టుఐ జైలు శిక్ష అనుభవించి తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మంగ రాపు అనిల్ రాపోలు నవీన్ బుర్ర తిరుపతి గౌడ్ బుర్ర కనుకయ్య వెంకట్ రెడ్డి కాంతాల కరుణాకర్ రెడ్డి బామాండ్ల నరేష్ బొడ్డు హరి కృష్ణ బొడ్డు మహేష్ చింతల శ్రీధర్ రెడ్డి మాతంగి అనిల్ కాంతాల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ వీఆర్వోలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి

**సూర్య జగిత్యాల టౌన్**

పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను(వీఆర్వో) యధావిధిగా రెవెన్యూ శాఖ లోకి తీసుకోవాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం పూర్వ వీఆర్వోలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సీనియారిటీ,విద్యార్హతలను ప్రామాణికంగా తీసుకోకుండా అందరినీ రెవెన్యూ శాఖలోకి తీసుకోవా లన్నారు. పూర్వ వీఆర్వోలను విధుల్లోకి తీసుకుంటూనే మిగితా ఖాళీలను అనుభవం కలిగిన వీ.ఆర్.ఏ.లతో భర్తీ చేయాలన్నారు.

## 4వ వార్డులో హైమాస్ట్ లైట్ల ప్రారంభం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ప్రజల సౌకర్యార్థం హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బతుకమ్మ పండుగను పురస్క రించుకుని పట్టణంలోని 4వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను వార్డు ప్రజాలందరితో కలిసి ప్రారంభించారు. కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సహకారంతో ఈ హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.రానున్న రోజుల్లో పట్టణంలో ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, నాయ కులు గుండేటి శివశంకర్, మంచికట్ల మల్లేష్, తాడూరి శివ, చల్ల అనుష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పురంశెట్టి బాలయ్య

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పురంశెట్టి బాలయ్యను మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవ య్య పటేల్ ఉత్తర్వులు జారిచేసారు. ఈ సందర్భంగా పురం శెట్టి బాలయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, తనను నియమించిన శ్రీ కొండా దేవయ్యకి, తన నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్. కొనగాల మహేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చల్ల హరిశంకర్, గంప వెంకన్న, బొడ్డు సునీల్, కటుకం తిరుపతి, గోంటి సంతోష్, మార్గం కనుకయ్య, తోట పర్శరాములు, కనుకయ్య, వరాల పర్శరాములు, మార్గం మల్లేశం, కొట్టె నర్సయ్య తదితరులు బాలయ్యకు శుభాకాంక్షలు తెలియ జేశారు.

## సబ్ ట్రెజరీ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**- పలువురికి షోకాజ్ నోటీసులు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ సబ్ ట్రెజరీ కార్యాల యంను గురువారం జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులను నిర్లక్ష్యం చేసిన పలువురు ఉద్యో గులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లలను పెండింగ్ లేకుండా పాస్ చేయాలని, అనినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా పని చేయాలని అన్నారు.పించన్‌కు గ్రాటుట్రీ, కమ్యుటేషన్ బిల్లు, గ్రామ పంచాయితీ చెక్కులు, డి.ఏ, ఇతర ఏరియర్స్ బిల్లలను ఆలస్యం లేకుండా ఈ-కుబేర్‌లో అప్డ్ చేయాలని అన్నారు. విధులను నిర్వహించే సమయంలో అవినీతికి తావిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బాదతాయుతంగా సేవలు అందించాలని అన్నా రు.ఈ సందర్భంగా సబ్ ట్రెజరీ కార్యాలయంలోని రికార్డులను ఆయన తనిఖీ అనంతరం జమ్మికుంట సబ్ ట్రెజరీ కార్యాలయానికి సైతం తనిఖీ చేశారు. ఈ తనిఖీ హమిత్ ఖాన్,శశిదర్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జీలు, శివారు ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు లాడ్జీ లను, పట్టణ శివారులోని పలు ప్రాంతాలను గురువారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ జి.తిరుమల్ గౌడ్ తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను, పట్టణంలో కొత్త వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు ఉన్నార న్న కోణంలో తనిఖీలు చేసినట్లు, ఆయన పట్టణంలోని పలు లాడ్జిలను తనిఖీ చేసి అందులో ఉంటున్న వారి వివరాలను తెలుసుకున్నారు. హుజు రాబాద్ చుట్టుపక్కల కొత్తగా నివసిస్తున్న వారిని విచారించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## మహిళల పండగ బతుకమ్మ

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ ప్రాంత మహిళల పండుగ బతుకమ్మ అని ఈ పండుగను అంద రూ సంతోషంగా జరుపుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి ప్రణవ్ బాబు అన్నారు. గురువారం రాత్రి ఆయన హుజు రాబాద్ పట్టణంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా బతుకమ్మను తలపై ఎత్తుకున్నారు. పండుగను ప్రశాంతంగా వైభవం గా నిర్వహిస్తున్న మున్సిపల్ పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపా రు. మహిళలు సంతోషంగా, ఆనందంగా జరుపుకునే ఈ పండుగలో పాల్గొనడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, సొల్లు బాబు, నాగరాజు, సతీష్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రిక్రూటర్స్ కృతజ్ఞతలు

## - గల్ఫ్ సంక్షేమ సలహా కమిటీలో ఇద్దరు రిక్రూటర్స్ ప్రతినిధులకు అవకాశం ఇవ్వాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఓవర్సీస్ మ్యాన్ పవర్ రిక్రూట్మెంట్ ఏజెంట్స్ అసోసియేషన్ (ఓమ్రా) అధ్యక్షులు డిఎస్ రెడ్డి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రభుత్వం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా లైసెన్స్ పొంది విదేశీ ఉద్యోగాల భర్తీ వ్యాపారం చేస్తున్న రిజిస్టర్డ్ రిక్రూటింగ్ ఏజెన్సీల సేవలను తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలని ఆయన కోరారు. తెలంగాణ యువతకు గల్ఫ్ తదితర దేశాలలో ఉద్యోగ



అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ నిర్మూలనలో తమవంతు బాధ్యత నిర్వహిస్తున్నామని డిఎస్ రెడ్డి అన్నారు. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షలు చెల్లించడం, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాల లలో అడ్మిషన్లు, ప్రతి మంగళవారం, శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో 'ప్రవాసీ ప్రజావాణి' నిర్వహించడం దేశ చరిత్రలోనే ఒక మైలురాయి అని ఓమ్రా అధ్యక్షులు డిఎస్ రెడ్డి కొనియాడారు. తెలంగాణలో 150 రిజిస్టర్డ్ రిక్రూటింగ్ ఏజెన్సీలు ఉన్నాయని, త్వరలో నియమించే గల్ఫ్ సంక్షేమ సలహా కమిటీలో రిక్రూటర్స్ పక్షాన ఇద్దరికి అవకాశం ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషిచేయాలి

**సూర్య మేడిపల్లి**

గ్రామాలలో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి,పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషిచేయాలి అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.వార్షిక తనిఖీలో భాగంగా గురువారం రోజు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.బాధితులు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు వచ్చి అట్టి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.గతంతో పోల్చుకుంటే ప్రస్తుత కాలంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని,అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలను కోరారు.పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని కొన్ని



గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10నిమిషాలలో పోలీసులు చేరుకొనే విధంగా పనిచేస్తున్నారని అన్నారు.పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు భేష్ గా ఉందన్నారు.ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి,పెండింగ్‌లో ఉన్న కేసుల పై రివ్యూ చేయటం గురించి,కేసుల నమోదు శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కొన్నారు.రిషెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ను పిటీషన్ మేనేజ్ మెంట్‌లో ఎంట్రీ చేసిన డేటాను తనిఖీ చేశారు.రిషెప్షన్నిస్ట్ ప్రతి దరఖాస్తుపై పిటిషన్ చేసిన వ్యక్తికి రిషిప్ట్ ఇవ్వాలని సూచించారు.రికార్డు రూం,రైటర్ రూం తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి అని,ప్రతి ఒక్కరూ భాధ్యత యుతంగా ఉంటూ క్రమశిక్షణతో విధుల నిర్వహణ పాటించాలని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ, అధునాతన టెక్నాలజీ గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలి అని కోరారు. సిబ్బందికి ఏవిధమైన సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉమా మహేశ్వర రావు,డీ సీ ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు శ్యామ్ రాజ్, శ్రీకాంత్,నవీన్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రయోజకలుగా తీర్చిదిద్దేది గురువులే

**- జువ్వాడి కృష్ణ రావు**

**సూర్య, కోరుట్ల రూరల్**



మండలంలోని జోగిన్ పల్లి, పైడి మడుగు, గ్రామాలో ఇటీవల ప్రకటించిన డీఎస్సీలో ఉద్యోగం సాధించిన పలువురిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ధర్మపురి లక్ష్మి నరసింహా స్వామీ ఆలయ చైర్మెన్ జువ్వాడి కృష్ణ రావు, పలువురికి శాలువ కప్పి సన్మానించారు. ఉద్యోగం సాధించడం ఎంతో గొప్ప విషయం అని విద్యార్థులకు జ్ఞానం విద్యాబుద్ధులు, నేర్పి ప్రయోజకులను చేసేది గురువులేనని కృష్ణారావు అన్నారు.పైమడుగు గ్రామానికి చెందిన సంగని రాజేశ్ మిషన్ భగీరథ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగం సాధించడంతో అతనికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన తోపాటు సీనియర్ నాయకులు కొంతం రాజం,ఆశిరెడ్డీ రాజేశం,జనార్థన్, పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండగ

**- ఎంఎవో జ్యోతి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా సూర్య పత్రికతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండగ అని అన్నారు. బతుకమ్మ పండగ ప్రాముఖ్యతను వివరించారు.పూలను పూజించి దేవతలుగా కొలుస్తున్న ప్రపంచంలోనే ఏకైక గొప్ప పండగ బతుకమ్మ పండగ అని అన్నారు. మన పండగ, మన సంస్కృతి,ఆడపడుచుల ఓనత్యానికి సూచిక అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండగ బతుకమ్మ పండగ అని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఆడపడుచులు బతుకమ్మ పండగను ఘనంగ జరుపుకున్నారు అని కొడిమ్యాల ఎంఎవో పర్లపల్లి జ్యోతితెలిపారు.

# అన్నపూర్ణ దేవిగా నవ దుర్గా మాత అలంకరణ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని నవదుర్గ పీఠ క్షేత్రం ఆవరణలోని శ్రీ దుర్గాదేవి శరన్నరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. ఉదయం నిత్య పూజ, మంత్రపుష్పం, అన్నప్రసాద వితరణ కార్యక్రమం డాక్టర్ మంగాదేవి వెంకటరత్నంచే నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పీఠ క్షేత్రంలో వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మహిళలు, భక్తులు, పాల్గొన్నారు.

# శుద్ధ జల యంత్రాన్ని ప్రారంభించిన సురభి నవీన్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం పైడిమడుగు గ్రామంలో నూతన ఆర్ వాటర్ ప్లాంటును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య సౌలభ్యం కైశుద్ధ జల యంత్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల మండల అద్యక్షులు పంచరి విజయ్ కుమార్, మరియు బీజేపీ బీజేవైఎం నాయకులు వివిధ మోర్చాల పదాధికారులు కార్యకర్తలు,అభిమానులు గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

# పటేల్స్ యూత్ ఆద్వర్యంలో అమ్మవారికి బోనాలు

**సూర్య మెట్‌పల్లి**



దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని దుబ్బవాడ పటేల్స్ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. అమ్మవారి మండపం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు బోనాలతో పట్టణంలోని చావిడి వరకు డప్పు చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహించి భూమాత దేవాలయంలో పూజల అనంతరం మండపంలోని అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించారు. అంతకుముందు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ఒజ్జేల శ్రీనివాస్, జెట్టి ప్రవీణ్, ఆగ సురేష్, జెట్టి నరేంద్ర, కార్తీక్, రాజేష్, సందీప్, తోట మధు, శ్రీనివాస్,నరేష్ భక్తులు పాల్గొన్నారు.

# రతన్ టాటాకు నివాళి

**సూర్య మెట్‌పల్లి**



ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల పట్టణ కాంగ్రెస్ నాయ కులు సంతాపం తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, కౌన్సిలర్ యామ రాజయ్య, ప్రధాన కార్యదర్శి తుమ్మనపెల్లి రాంప్రసాద్, జాజాల రాజగో పాల్, సురేష్, రమేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని హెూంగార్డు మృతి

**సూర్య మెట్‌పల్లి**



ఆర్టీసీ బస్సు ఢీకొని హెూంగార్డ్ మృతి చెందిన సంఘటన మెట్‌పల్లి పట్టణ శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓంకార్ సుబ్బరాజు(43) అనే హెూంగార్డు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే రెస్ట్ నిమిత్తం ఇంటికి వచ్చిన హెూంగార్డ్ గురువారం తెల్లవారుజామున మెట్‌పల్లి పట్టణ శివారులోని ఒక టిఫిన్ సెంటర్‌కు వెళ్లి టిఫిన్ తీసుకొని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరుగు ప్రయాణంలో నిజామాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న టీ ఎస్ 16 యు సి 9963 నంబర్ గల హెయిర్ విత్ బస్ స్థానిక హెూండా షోరూమ్ వద్ద వెనుక నుండి ఢీకొనగా హెూంగార్డ్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి ఘటన స్థలానికి చేరుకుని హెూంగార్డు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.కాగా హెూంగార్డ్ సుబ్బరాజుకు తల్లి, భార్య, ఒక కూతురు, ముగ్గురు కుమారులు ఉన్నారు.

# సెల్ ఫోన్ అప్పగింత

**సూర్య పెగడపల్లి**



పోగొట్టుకున్న సెల్‌ఫోన్ వ్యక్తికి తిరిగి అందజేసినట్లు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు. మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన చెందిన తోడేటి రాజు, అనువ్యక్తి తన సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, ఫోను ఐ ఎం ఈ ఐ వివరాలను సి ఈ ఐ ఆర్ పోర్టల్ నమోదు చేసి ఫోన్ ఎక్కడుందో కనుక్కొని గురువారం బాధితునికి ఎస్సై అందజేశారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వెతికి అప్పగిస్తామని ఎస్సై తెలిపారు.






# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఏడు రోజులపాటు చిన్న బతుకమ్మలను పేర్చి ఆడిపాడిన మహిళలు పెద్ద బతుకమ్మ వేడుకల కోసం ఒక రోజు ముందు నుంచే రంగురంగుల పూలను సేకరించారు. గురువారం మహిళలు వేకువ జామునే లేచి తీరొక్కపూలను సేకరించి తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి బతుకమ్మలను పేర్చారు.అనంతరం గౌరమ్మలకు ఇంట్లో పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలోని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకత ఉండటంతో అత్తారింట్లో ని ఆడపడుచులు సొంత ఊరికి చేరుకొని కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు.















# అక్రమాల వారధికి, అవినీతి బంధుప్రీతికి కేరాఫ్ అడ్రస్ మున్సిపల్ కార్పొరేషన్

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్ ఆరోపణలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వారధి సొసైటీ అనేది ఒక బోగస్ కంపెనీ అని, అట్టి కంపెనీలో అనేకమైనటువంటి ప్రభుత్వ ఉద్యోగాల ఔట్సోర్సింగ్ నియామకాల్లో అనేకమైనటువంటి అక్రమాలు అవినీతి చోటు చేసుకుంటుందని, తాను గతంలో ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసినప్పటికీ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకోక పెడచెవిన పెట్టిందని, అవినీతి బంధుప్రీతికి కేరాఫ్ అడ్రస్గా మున్సిపల్ కార్పొరేషన్లో అక్రమ నియామకాల గుట్టు రట్టయిందని, ఇందుకు బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ చేసిన తాజా వ్యాఖ్యలే బలం చేకూరుస్తున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. వాటాల పంపిణీలో తేడాలు వచ్చాయి కాబట్టే ఇప్పుడు ప్రభుత్వం పోయాక అధికారం కోల్పోయాక అవినీతి బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడికి గుర్తుకు రావడం విడ్డూరమన్నారు. గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పాలన అవినీతిమయంగా మారిందని చల్లా హరిశంకర్ ఒప్పుకున్నట్లేనని అభివర్ణించారు. వారధి సొసైటీ కార్యదర్శిగా ఉన్న ఆంజనేయులు అనే వ్యక్తి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్కు సమీప బంధువు అని వీరిద్దరి ప్రమేయంతో వారధి సొసైటీలో నియామకం పొందిన అనేక ఉద్యోగులు అక్రమంగా నియమింపబడ్డారని ఆరోపించారు. ఈ కోణంలోనే మున్సిపల్ కార్పొరేషన్లో ఎక్కువ సంఖ్యలో నియామకమైనటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి కోట్లాది రూపాయలు జేబులు నింపుకున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. వాటాల పంపిణీలో తేడాలు వచ్చి ప్రభుత్వం మారిపోయాక వీరిలో వీరికి బీఆర్ఎస్ పార్టీలో సఖ్యత లేక ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం చూస్తుంటే బిఆర్ఎస్ పార్టీ పార్లల్లో



వారధి సొసైటీ అక్రమాలకు కేరాఫ్ అడ్రస్గా మారిందని అర్థమవుతుందన్నారు. అవినీతి ఎంత పెద్ద స్థాయిలో జరిగిందో కరీంనగర్ జిల్లా ప్రజానికం గమనిస్తుందన్నారు. త్వరితగతిన వారధి సొసైటీ నుంచి ఆంజనేయులు పక్కకు తప్పించాలని లక్షల రూపాయలు వసూలు చేసిన ఉద్యోగులు నేరుగా ఆధారాలు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని బాధితులను కోరారు. నగరపాలక సంస్థలో నెలకొన్న అవినీతి అక్రమాలపై కమిటీ వేసి నిజా నిజాలను బయటికి తీసి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారధి సొసైటీ అక్రమాల గని అని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఎప్పటికైనా నగరపాలక సంస్థను వారధి సొసైటీని ప్రక్షాళన చేసి అవినీతి అక్రమార్కులను తొలగించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా వారధి సొసైటీ కి చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా పురుమల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలం ఎలగందల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అరే మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ అధ్యక్షుల అరే మల్లేశం మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుండ మల్లేశం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు వైస్ చైర్మన్, నిమ్మల అంజయ్య, మాజీ సర్పంచ్, మంగళపల్లి శంకరయ్య, మహిళా అధ్యక్షులు గొట్టే రేఖ, బోనాల లక్ష్మణ్, గిర్ర రమేష్,శెట్టి తిరుపతి,జెట్టి సత్యనారాయణ, జంగిలి రమేష్, బోనాల అశోక్,బోనాల కరుణాకర్, జంగిల్ మల్లయ్య, రాచకొండ పరశురాం,కాడ ప్రశాంత్ పంబాల ప్రవీణ్, గొట్టి శివ, గొట్టే రవి,గొట్టే ఎల్లయ్య, రౌతు శీను, ఎర్రల మధు, పింకాశి రాజు, పింకాశి కనకరాజు, పింకాశి రవి, మిట్ట ఒదయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్స్ ప్రారంభం

**సూర్య కొత్తపల్లి**



ఎలగందల గ్రామంలో ఐమాక్స్ లైట్స్ ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తపెల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు అరె మల్లేశం గౌడ గుండ మల్లేశం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు వైస్ చైర్మన్, నిమ్మల అంజయ్య మాజీ సర్పంచ్,మంగళపల్లి శంకరయ్య, మహిళా అధ్యక్షులు గొట్టే రేఖ, బోనాల లక్ష్మణ్, గిర్ర రమేష్,శెట్టి తిరుపతి, జెట్టి సత్యనారాయణ, జంగిలి రమేష్, బోనాల అశోక్,బోనాల కరుణాకర్, జంగిల్ మల్లయ్య, రాచకొండ పరశురాం,కాడ ప్రశాంత్,పంబాల ప్రవీణ్, గొట్టి శివ, గొట్టే రవి,గొట్టే ఎల్లయ్య, రౌతు శీను, ఎర్రల మధు, పింకాశి రాజు, పింకాశి కనకరాజు, పింకాశి రవి, మిట్ట ఒదయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యారణ్యపురిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 2లో సద్దుల బతుకమ్మ సంబరాలను అంబరాన్నంటేలా ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మ్యాటింగ్ ,సౌండింగ్, స్నాక్స్,మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రకృతిలో సహజంగా లభించే తీరొక్క పువ్వులను పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడపడుచులు ఆడుతూ పాడుతూ ఆనంద పరవశానికి లోనయ్యారు. అమెరికా లాంటి అగ్రరాజ్యాలు సైతం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల గొప్పదనాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

## మహాశక్తి ఆలయంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- దుర్గాష్టమి సందర్భంగా శ్రీ మహాదుర్గగా అమ్మవారి దర్శనం**

**- అమ్మవారికి పసుపుకొమ్ములతో అలంకరణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం(ఎనిమిదోవ రోజు) అమ్మవారు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ మహాదుర్గగా దర్శనమిచ్చారు. దేవీ దర్శనం కోసం ఉదయం నుంచి సాయంత్రం దాకా భక్తుల ఆలయానికి పోటెత్తారు. భవానీ మాత శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. నవరాత్రి ఉత్సవాలు ముగింపుకు మరో రోజు మాత్రమే మిగిలి ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రితో పాటు కరీంనగర్ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి ప్రతిమ పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం సంజయ్ ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. తనని కలవడానికి వచ్చిన పార్టీ శ్రేణులను కలిసి ముచ్చటించారు. అభిమానులతో సెల్ఫీలు దిగారు. ఇక సద్దుల బతుకమ్మ సందర్భంగా మహాశక్తి ఆలయంలో మహిళలు, యువత ఆట పాటలతో సందడి చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బతుకమ్మ పాటలతో అలరించారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా కనువిందు చేశాయి.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరినగర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున విజయదశమి ఉత్సవము, పథ సంచలన్ (రూట్ మార్చ్) నిర్వహిస్తున్నట్టు ఆర్ఎస్ఎస్ నగర సంఘచాలక్ హన్మాండ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై 99 సంవత్సరాలు పూర్తిచేసుకుని 100వ సంవత్సరంలోకి జన్మ శతాబ్దిలోకి అడుగుపెడుతున్న విశేష సందర్భంలో కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కరీంనగర్ పట్టణంలో పథ సంచలన్ (రూట్ మార్చ్) కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం సాయంత్రం 6 గంటలకు జ్యోతి నగర్లోని సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్లో విజయదశమి ఉత్సవ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంక్షేమ ట్రస్ట్, ట్రస్టీ బల్మూరి కరుణాకర్ రావు హాజరవుతారని, విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి వక్తగా ప్రోగ్రాంను ఉద్దేశించి మాట్లాడతారని తెలిపారు.

## రామ్ లీలా బంధవస్తుకు దిశా నిర్దేశం చేసిన ఎస్సై

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీలోని రామ్ లీలా మైదానంలో దసరా రోజున జరిగేటువంటి రామ్ లీలా కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిమ్మాపూర్ ఎస్సై వివేక్ పటిష్ట బంధవస్తు కోసం గురువారం దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లూ కోడ్ సిబ్బంది సురేష్, మల్లికార్జున్, డ్రైవర్ రాజ్ కుమార్, భవాని సాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలో గ్రామ గ్రామాన సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. అశ్వయుజ అష్టమి నాడు రంగురంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఊరి గ్రామ దేవతల వద్ద ఏర్పాటు చేసిన ప్రాంగణంలో ఉంచి బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ తీరొక్క బతుకమ్మ పాటలతో చేసిన సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు చిన్నవారి నుండి పెద్దల వరకు బతుకమ్మ సంబరాల్లో ఆడి పాడారు. ముత్తైదువులు తమ మాంగల్యం కుటుంబం క్షేమంగా ఉండాలని గౌరమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామ గ్రామాన బతుకమ్మ వేడుకలలో మహిళలు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. గ్రామాల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్ డిజే తదితర ఏర్పాట్లను పంచాయితీ కార్యదర్శులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేశారు. మండల ఎస్సై రాజ్ కుమార్ ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తును కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగిసిన బేతిగల్ క్రికెట్ టోర్నమెంట్

**సూర్య వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గొట్టే పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. చివరి రోజున ముఖ్య అతిథిగా వీణవంక ఎస్ఐ తోట తిరుపతి హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా ఫ్రెండ్స్ ఎక్స్ ఐ రూ.5000, రెండవ బహుమతిగా ఎస్వి వారియర్స్ రూ.2,500గా బహుకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గొట్టే పుల్లయ్య మాట్లాడుతూ బేతిగల్ గ్రామంలోని యువత క్రీడాల మీద శ్రద్ధ చూపినట్లయితే భవిష్యత్తులో గవర్నమెంట్ జాబ్ పొందడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ యువత ప్రతి క్రీడల్లో ముందడుగు వేసి వారి యొక్క ప్రతిభను కనపర్చినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడలతో మానసిక పునరుత్తేజానికి, శారీరక దృఢత్వం మెరుగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతిగల్ యువత తదితరులు పాల్గొన్నారు.

## టాటా మృతి పట్ల సంతాపం

**సూర్య హుజురాబాద్**



ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతి చెందడం పట్ల గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రతన్ టాటా లాంటి గొప్ప వ్యక్తి మృతి చెందడం దేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ అధికారి వేల్పుల రత్నం, కోశాధికారి మతిన్, కొలిపాక సారయ్య, శ్యామ్ సుందర్ రెడ్డి, పొడిశెట్టి వెంకటరాజెం, భీమోజు సదానందం, సారంగపాణి, విద్యానంద్, కొలిపాక శ్రీనివాస్, ప్రసాద్, రవీందర్ బాబు, మునీరుద్దీన్, రమేష్, మనోహర్, రాజేందర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**సూర్య వీణవంక**



ఎలుకల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన ఆకుల తిరుప భర్త రాములు శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని, తనపై అనుమానం పెంచుకున్నాడని జీవితంపై విరక్తి చెంది గత 12 రోజుల క్రితం ఇంట్లోగల ఎలుకల మందు తాగగా మృతురాలి భర్త రాములు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్లోని ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం చనిపోయింది. నా బిడ్డ చావుకు మా అల్లుడు ఆకుల రాములే కారణమని మృతురాలి తల్లి ఇడుమాల వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడమైనదని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## దూస స్వప్నకు సన్మానం

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వం ప్రకటించిన ప్రైమరి, టీచర్గా ఎన్నికైన పద్మశాలి ముద్దు బిడ్డ దూస స్వప్న ఎంతో కష్ట పడి గ్రామ పెద్దల ప్రోత్సలంతో వారి మన్నేనాలు పొందుతూ చాలా మంది ఆదర్శంగా ఉన్నది కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి కష్ట పడి చదువుకొని, ఉన్న ఊరికి కన్న తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని కొత్తపల్లి పట్టణ 12వ వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి పట్టణ పద్మశాలి వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కవిత చంద్రశేఖర్ శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 11 అక్టోబర్ 2024 7


# పీహెచ్సీల్లో బయోమెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేస్తాం

**- హన్మాజీపేట పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీలో సందీప్ కుమార్ ఝా**

**సూర్య వేములవాడ**

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది హాజరు కోసం బయోమెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేయిస్తానని సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ హెచ్ సీ)ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, సిబ్బంది హాజరు, రక్త పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డ్, మందులు అందించే గది, ల్యాబ్, ఆసుపత్రి ఆవరణను చూశారు. రోజు ఓపీ ఎంత



వస్తుంది? డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా తదితర కేసుల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దవాఖాన వైద్యులు, సిబ్బంది ప్రతి రోజూ సమయ పాలన పాటించాలని సూచించారు. అందుబాటులో



ఉండి.. రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా దుకాణాల్లో అధికారుల తనిఖీలేవి ?

**- కొన్ని దుకాణాల్లో బెల్లం అక్రమ నిల్వలు**

**- మరి కొన్ని షాపుల్లో కల్తీ నూనె చెలామణి**

**సూర్య ముస్తాబాద్**



మండల కేంద్రంలో కొలువైన కిరాణా దుకాణాల్లో అధికారుల తనిఖీలు లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిత్యవసర సరుకులను అమాయక ప్రజలకు అధిక రేట్లకు అమ్ముతున్నట్లు విమర్శలు వచ్చిపడుతున్నాయి. కొన్ని కిరాణా దుకాణాల్లో బెల్లం కడ్డీలను అక్రమంగా నిల్వ ఉంచి అమ్మకాలు జరుపుతుండటం శోచనీయంగా మారింది.మండల కేంద్రంలోని మరి కొన్ని కిరాణా దుకాణాల్లో కల్తీ నూనెల అమ్మకం జోరందుకుందనే వార్తలు మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. అమాయక ప్రజలు దుకాణాల్లోకి వచ్చినప్పుడు బ్రాండ్ల పేరిట ఉన్న కల్తీ నూనె వారికి అంటగట్టడం వంటివి షాపు యజమానులు చేస్తున్నారని మండల ప్రజలు చర్చిస్తున్నారంటే ప్రజల ఆరోగ్యాలతో,అమాయక ప్రజలతో వ్యాపారులు చెలగాటం ఆడుతున్నట్లే. దసరా పండుగ సందర్భంగా ప్రజలకు ముందస్తుగానే నూనె,నిత్యవసర సరుకులు అవసరం ఉంటాయి. కాబట్టి కిరాణా షాపు యజమానులు వారి వక్ర బుద్ధితో ముందస్తుగానే బ్రాండ్ల పేరుతో ఉన్న నకిలీ నూనె పీపాలను,ఇతర సరుకులు షాపుల్లో ఇప్పటికే నిల్వ ఉంచినట్లు సమాచారం.సంబంధిత అధికారులు దుకాణాల్లో, గోదాముల్లో విస్తృతంగా తనిఖీలు చేపడితే లక్షల విలువైన కల్తీ ఆహార పదార్థాలు పెద్ద ఎత్తున పట్టుబడే అవకాశాలు ఉన్నందున అధికారులు కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పారిశుద్ధ మహిళలకు చీరల పంపిణీ

**- మా వృద్ధాశ్రమం నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



పకృతిని ఆరాధించే అతి పవిత్రమైన ఆడపడుచుల ఆనంద పసందైన బతుకమ్మ పండుగ. ప్రతి ఇంట జరుపుకునే వారందరికీ ఆనందం కలిగించటానికి పరిశుభ్రతను అందించి వారి ముఖంలో సంతోషాన్నివారి సంతోషం చూసి సంతోషంగా భావించే పారిశుద్ధ మహిళ కార్మికులకు మా అనాధ వృద్ధాశ్రమం నందు బతుకమ్మ పండగ ఆడపడుచుల కానుకగా చీరల పంపిణీ మా అనాధ ఆశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ వృద్ధుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యమే భావించే అతి పవిత్రమైన సేవ చేస్తున్న పారిశుద్ధ కార్మికులను గౌరవించడం మనందరి సామాజిక బాధ్యత అని వారు అందరి ఆరోగ్యాన్ని ఆశించే ఆరోగ్య సంరక్షకులుగా వారిని గౌరవిస్తూ ప్రతిసారి అన్ని విధాలుగా వారికి అండగా నిలుస్తూ సహకరిస్తూ వారిని గౌరవించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. చీరలు స్వీకరించిన పారిశుద్ధ మహిళలు తమ పుట్టింటి చీరలుగా భావించి నర్సా గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## కొలువుదీరిన మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం

**- పదవి బాధ్యతలు చేపట్టిన స్వరూప తిరుపతి రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**





సిరిసిల్ల మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం కొలువుదీరింది.మార్కెట్ కమిటీ చైర్మన్గా వెలుమల స్వరూప తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్‌గా నర్సింగం గౌడ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఛైర్మెన్‌గా బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల వరి కోతల దృష్ట్యా వడ్లు మార్కెట్ యాడ్లకు వస్తున్న క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సిరిసిల్ల మార్కెట్ యార్డ్ పరిధిలో రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సద్దుల బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా ప్రజలకు మార్కెట్ కమిటీ పాలకవర్గం శుభాకాంక్షలు తెలిపారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎంసి పాలకవర్గానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైమస్ లైట్స్ ప్రారంభం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో ఎస్టిఎఫ్ నిధుల ద్వారా మంజూరైనా 10లక్షల విలువ గలిగిన హైమాస్ లైట్లను గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ ముందస్తుగా అక్క చెల్లెలకు తల్లులకు సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో గంభీరావుపేట మండలం పూర్తిగా వెనుకబాటుకు గురైందని ఆ పేరును తుడిచి వేయడానికి కాంగ్రెస్ పార్టీ గ్రామాన్ని అభివృద్ధి పరిచే విషయంలో రాజీ లేకుండా ముందుకు వెళుతుందని గత 20 సంవత్సరాలుగా రాజకీయాలకతీతంగా మండలం అభివృద్ధి విషయంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోమిరిశెట్టి తిరుపతి వైస్ చైర్మన్ అంజిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఏడబోయిన ప్రభాకర్ కోటలింగం గంగాధర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్క పెల్లి బాలయ్య పెద్దవేని మల్లయ్య జంగం రాజు రాజనర్సు విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులను కలిసిన మాజీ ఎంపీపీ

**సూర్య బోయినపల్లి**



హైదరాబాదులో గురువారం రాజ్యసభ సభ్యులు ఏఐసిసి లీగల్ ప్రెసిడెంట్ అభిషేక్ మాను సింగివి సన్మాన కార్యక్రమంలో తెలంగాణ పిసిసి లీగల్ సెల్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, మధు యాష్కీలతో పాటు పాల్గొన్న బోయినపల్లి మాజీ ఎంపీపీ పర్ల పెల్లి వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- 8వ రోజు దుర్గాదేవిగా అమ్మవారు**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో దుర్గా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో 7 స్టార్ యూత్ ఆధ్వర్యంలో 12వ వార్షి కోత్సవ సందర్భంగా నెలకొల్పిన దుర్గాదేవి మండపం వద్ద గురువారం కుంకుమ పూజ చండీ హెూమం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 8వ రోజున విజయ దుర్గామాత దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. మహిళలు భక్తులు, పెద్ద ఎత్తున దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తేనె తీగల దాడిలో ఒకరు మృతి

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో గురువారం ఉదయం పోలం పనులకు వెళ్లిన కందాడి లక్ష్మారెడ్డి (60) సంవత్సరాలు తేనెటీగల దాడిలో మృతి చెందాడు.మరొకరు అల్లూరి రవీందర్ రెడ్డి (50) సంవత్సరాలు తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఇట్టి సంఘటనలో మరో ఇద్దరికి గాయాలైనట్లు ఏది ఏమైనాప్పటికీ పండుగ వేళ ఇట్టి సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు రోధనలు గ్రామంలో పలువుని కన్నీరు తెప్పించయి. ప్రభుత్వం తరపున మృతుడి కుటుంబానికి, గాయపడ్డ వారికి సహాయం అందించాలి గ్రామస్తులు కోరారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కోనరావుపేట**



ఒక్కేసి.. పువ్వేసి..చందమామ.. ఒక్క జాములాయే చందమామ.. రామ రామరామ ఉయ్యాలో... రామనే శ్రీ రామ ఉయ్యాలో అంటూ మహిళల పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. కోనరావుపేట మండల వ్యాప్తంగా ఊరూరా గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో తరలివచ్చిన మహిళ లు అటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు. చిన్నారులు, మహిళల కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- తీరొక్క పూలతో బతుకమ్మకు పూజలు**

**- బతుకమ్మ డీజే పాటలతో హెూరెత్తిన గ్రామాలు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను పకృతి ఆరాధించే ఓ గొప్ప పండుగగా కొలుస్తారు. పూలు బాగా వికసించే కాలంలో జలవనరులు సమృద్ధిగా పొంగి పొర్లే కాలంలో బంగారు బతుకమ్మను పూలతో చేసి ఎంతో ఆనందంగా తెలంగాణ ఆడపడుచులు అందరూ జరుపుకుంటారు.బతుకమ్మ పాటలతో ఆడపడుచులు అంగరంగ వైభవంగా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నంగా బతుకమ్మ పండుగను 9 రోజులు ఘనంగా కొలిచి గురువారం రోజున సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ఆనందోత్సవాలతో ఆడపడుచులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం బతుకమ్మలను పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు.ఆడపడుచులందరూ వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# మనం తినే మేక, పొట్టేలు మాంసం మంచిదేనా..!?

## - మేక మాంసానికి బల్దియా ముద్ర ఉందా -లేదంటే జరిగే పరిణామాలేంటి...
## - రెండేళ్లుగా వినియోగంలో లేని స్లాటర్ హౌస్
## - అసలే దసరా.. కార్మిక క్షేత్రం... ఇక ఇక్కడ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి!

**సూర్య-గోదావరిఖని:**
చికెన్.. మటన్.. దసరా పండుగ లేదా ఆదివారం వచ్చిందా ముద్ద దిగాలంటే ముక్క ఉండాల్సిందే. మరీ ఆ ముక్కకు ముద్ర ఉందా..? ముక్క తెలుసు కానీ ముద్ర ఏంటనే ప్రశ్న వెలువడుతుంది. అసలు విషయానికి వస్తే మనం తినే మాంసం మంచిదేనా అనే విషయాన్ని ప్రాథమికంగా గుర్తించాలంటే మటన్ షాపుల వద్ద అమ్మే మాంసానికి బల్దియా ముద్ర ఉండాల్సిందే. లేదంటే, అవగాహనారాహిత్యం, అలసత్వం వహిస్తే ఆరోగ్యానికే ప్రమాదం అంటున్నారు వైద్య నిపుణులు. సంబంధిత అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమంగా పొట్టేళ్లు, మేకలు వధించి మాంసం విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఇక్కడ బలంగా ఉన్నాయి. ఫలాన పొట్టేళు మాంసం కావాలి.. మేక మాంసం కావాలి మేకపోతుది కావాలి అంటూ... కావాల్సింది కోరి అడిగి ప్రజలు మాంసాన్ని తీసుకోవడం షాప్ ల వద్ద కనిపిస్తుంది. అసలు అక్కడ అడిగిందే ఇస్తున్నారా..? పొట్టేళ్లు కోశారా.. గొర్రెను కోశారా.. అది ఆరోగ్యంగా ఉన్నప్పుడు కోశారా.. ఇదంతా ఎలా తెలుసు కోవాలి. కొన్నామా.. తిన్నామా కాదు. అవగాహనారాహిత్యం, అలసత్వం వహిస్తే ఆరోగ్యం పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉంది. వాస్తవంగా ఇక్కడ మేకలను, గొర్రెలను స్లాటర్ హౌస్ లో వధించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ తెలుసుకోవాల్సింది ఏంటంటే స్లాటర్ హౌస్ ను ఎప్పుడో అధికారులు మూసేశారు. దానికి కారణాలు ఎప్పుడూ వర్షాలు పడ్డాయి దాంతో ఆ ప్రాంతం నీటిమయమైంది, అక్కడికి వెళ్ళలేకపోతున్నామని మాంసం విక్రయించే వ్యాపారస్తులు చెప్పడంతో అధికారులు తాత్కాలికంగా రెండు సంవత్సరాల క్రితం స్లాటర్ హౌసింగ్ మూసి వేశారు. మరి ఇప్పుడు ఎక్కడ మేకలను కోస్తున్నారు అనే ప్రశ్న వెలవడుతుంది. ఇక్కడే అసలు కథ మొదలవుతుంది. పశువైద్య, పశుసంవర్ధక శాఖ, కనీసం ఆరోగ్యశాఖ వారు పశువులను పరిశీలించిన తర్వాత అవి



ఆరోగ్యంగా ఉన్నాయని ధ్రువీకరించిన తర్వాతనే వధించాల్సి ఉంటుంది. కోసిన ప్రతి భాగం సదరు వైద్యుడు పరిశీలించి తినకూడని భాగాలు తొలగించాలి. ఈ ప్రక్రియ ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని మటన్ షాపుల వ్యాపారస్తులు మాత్రం వారి షాపుల వెనుక భాగంలో లేదా, వారికి సంబంధి ంచిన స్థలాలలో మేకలను, గొర్రెలను వధించడం జరుగుతుంది. మేకలను ప్రాసెస్ చేయడం ద్వారా వెలువడే వ్యర్థాలను ప్రజల ప్రయోజ నార్థం ఏర్పాటుచేసిన మురికి కాలువలలోనే వేయడంతో అవి ఎటువంటి ప్రమాదాన్ని ప్రజలకు తెచ్చిపెడతాయి అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇంత జరుగుతున్న కళ్ళుండి చూడలేని పరిస్థితుల్లో బల్దియా అధికారులు ఉన్నారనే చెప్పుకోవచ్చు. కల్తీ మాంసం ఉండకపోవచ్చు, కానీ.. ఖరాబైన మాంసం కొంతమంది కన్నింగ్ గాళ్లు అమ్ముత ున్నారనే ప్రచారం ఉంది. అలాగే మేకను గొర్రెపోతు అని, మేకపోతు అని ఒకదానికి బదులు మరొకటి, నిల్వ చేసిన మాంసం అమ్ము తున్న ఘటనలు ఇక్కడ కోకొల్లలు. మున్సిపల్ కార్పొరేషన్ వారి ముద్ర ఉన్న మాంసాన్ని అడిగి ప్రజలు మాంసాన్ని కొనుగోలు చేయాలి. మాంసం కొనుగోలులో ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయానికి వస్తే గొర్రె, మేక లేదా కోడిని కోసిన 3 గంటల్లోనే వండాలి. అలా వండకపోతే బ్యాక్టీరియా చేరి కుళ్లడం ప్రారంభ మవుతుంది. వెంటనే వండడానికి వీలవకపోతే 0-4 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఫ్రిజ్‌లో భద్రపరచాలి. 24 గంటల తర్వాత అయితే మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉంచాలి. కానీ చాలా దుకాణాల్లో తెల్లవారు జామున మాంసం కోసి పగలంతా అమ్ముతుంటారు. మాంసాన్ని వేలాడదీసి అమ్మడం కూడా అనారోగ్యకరమేనని పలువురు వైద్యులు చెపుతున్నారు. అవి తింటే ప్రాణాంత కమైన అనారోగ్య సమస్యలు వస్తాయి. మరి మంచి మాంసాన్ని ఎలా గుర్తించాలి అనే విషయానికి వస్తే ముదురు ఎరుపు రంగులో ఉన్న మటన్ తీసుకోవడం మేలు. ఇది తాజాదనం మంచి నాణ్యతను సూచిస్తుంది. పాలిపోయిన లేదా రంగు మారినట్లు కనిపించే మాంసాన్ని నివారించాలి. మాంసం కొంత మార్బ్లింగ్‌తో చక్కటి ఆకృతిని కలిగి ఉండాలి. మార్బ్లింగ్ అనేది మాంసం లోపల కొవ్వు యొక్క చిన్న గీతలను సూచిస్తుంది, ఇది రుచి, సున్నిత త్వాన్ని జోడిస్తుంది. చాలా సన్నగా లేదా అధిక కొవ్వు ఉన్న మాంసాన్ని నివారించాలి. మాంసాన్ని తాకినప్పుడు, అది దృఢంగా అనిపించి కొద్దిగా వెనక్కి వచ్చేలా ఉండాలి. చాలా మృదువుగా లేదా మెత్తగా అనిపించే మాంసాన్ని నివారించ ండి, ఎందుకంటే ఇది నాణ్యత లేని, చెడిపోవడానికి సిద్ధంగా ఉన్న మాంసంగా గుర్తించాలి. తాజా మటన్ శుభ్రమైన, ఆహ్లాదకరమైన వాసన కలిగి ఉండాలి. బలమైన లేదా అసహ్యకరమైన వాసన కలిగిన మాంసాన్ని నివారించండి, ఎందుకంటే అది చెడిపోవడానికి సంకేతం అని పలువురు వైద్యులు సూచిస్తున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా ఆరోగ్యం పై తూట్లు పొడుస్తున్న కొంతమంది వ్యాపారస్తు లపై జిల్లా అధికార యంత్రాంగం కనీస చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే వారు 'మామూలు' గా తీసుకుంటున్నారు అనేది ప్రస్ఫుటం అవుతు ంది. కనీసం ఇప్పటికైనా రామగుండం ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ ప్రజలకు ఏ కష్టం, ఆపద వచ్చినా తాను ఉన్నానంటూ భరో సా ఇచ్చే శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అయినా కనీసం ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన ఇట్టి విషయంలో చొరవ చూపి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.




# గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ బైపాస్ రోడ్డులో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో గీత కార్మికులకు ఆధునిక టెక్నాలజీతో తయారుచేసిన కాటమయ్య రక్ష కిట్లు(సేఫ్టీ కిట్లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గీత కార్మికులు చెట్టుపై నుంచి పడకుండా ఈ సేఫ్టీ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గురువారం వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో పదివేల కిట్లను గీత కార్మికులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. గీత కార్మికులందరూ కిట్లను సద్వినియోగం చేసుకునేలా సంఘం నాయకులు, అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో వెయ్యి మంది గీత కార్మికులకు పైగా సేఫ్టీ కిట్ల వినియోగంపై శిక్షణ ఇచ్చామన్నారు. ఐఐటీ హైదరాబాద్ వారు ఈ కిట్టు నాణ్యతను ధ్రువీకరించారని.. రాష్ట్రంలోని 1,85,000 మంది గీత కార్మికులందరికీ అందిస్తామన్నారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని.. శుక్రవారం హుస్నాబాద్, ధర్మపురి, మానకొండూర్, మంథనిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఒక్కో పాఠశాలకు రూ.180 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వసతి గృహాలను, గురుకులాలను అధికారులు సందర్శించి.. విద్యార్థులకు సౌకర్యాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ ఐలేందర్ , గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన ప్రేమ పెళ్లి

## - మాజీ భర్తతో కలిసి ప్రియున్ని హత్య చేసిన కుటుంబ సభ్యులు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



ప్రేమ పెళ్లి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది... పెళ్లై అయి భర్తతో కాపురం చేసి... ఇద్దరు పిల్లలకు తల్లియై... ప్రేమ మోజులో పడి మరో యువకుడితో కాపురం చేస్తూ వ్యక్తి దారుణ హత్యకు కారణమైంది. ఈ ఘటన గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 8వ కాలనిలోనీ హనుమాన్ నగర్లో చోటు చేసుకుంది.గోదావరి ఖని ఎసిపి మడత రమేష్, టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సెక్టార్-3 డిస్పెన్టరీలో స్కావెంజర్గా పని చేస్తున్న వడ్డాది కుమార్ టీ2 క్వార్టర్లో నివాసము ఉంటున్నాడు. అతని కుమారుడు వడ్డాది వినయ్ కుమార్ (27) గోదావరిఖని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో కాంట్రాక్టు స్కావెంజర్ పని చేస్తూ గోదావరిఖని బాపుజీనగర్ కు చెందిన వివాహిత అంజలీతో ప్రేమలో పడ్డాడు. దీంతో ఆమె భర్త, కుటుంబ సభ్యులు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసుల సమక్షంలో ఆమె ప్రేమించిన యువకుడితో ఉంటానని తేల్చి చెప్పింది. దీంతో మూడు నెలలుగా వారిద్దరు కాలనిలోని హనుమాన్ నగర్ లో ఇల్లు అద్దెకు తీసుకుని కాపురం చేస్తున్నారు. సద్దుల బతుకమ్మ పండుగపూట ఆమె అన్న ఫోన్ చేసి కాలనికి వచ్చాను నిన్ను కలిసి వెళ్లుతునాని చెప్పడంతో ఆమె ఇంటి అడ్రస్ చెప్పి రమ్మంది. పథకం ప్రకారం మాజీ భర్తతో కలిసి వచ్చిన యువతి అన్న ఇంట్లో మాట్లాడుతునే వినయ్ కుమార్ పై వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు సీఐ తెలిపారు. ఎదిగి వచ్చిన ఒక్కాగానొక కుమారుడు కండ్ల ఎదుటే హత్య కు గురికావడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలను సేకరిస్తున్నారు. హత్య చేసిన నిందితులను త్వరలో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షిస్తామని గోదావరిఖని ఏసిపి రమేష్ తెలిపారు.

# ఘనంగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం అమ్మవారు ఆది పరశక్తి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. అమ్మవారి దీక్షదారులకు, భక్తులకు అన్నప్రసాధ వితరణ చేసారు, మహిళలు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.






# ఉత్పత్తి, ఉత్పాదకత పెంచకపోతే ప్రమాదంలో సింగరేణి

**- బొగ్గు అమ్మకం లాభాలు అంతంతే - విద్యుత్ అమ్మకాలు, ఫైనాన్షియల్ ఇంజనీరింగ్ వల్లే ఎక్కువ లాభాలు**
**- భూగర్భంలో టన్నుకు రూ.6000/- నష్టం - ఓపెన్ కాస్టులలో యంత్ర వినియోగం తగ్గడం విచారకరం**
**- సింగరేణి ఉద్యోగులు తమ పని సంస్కృతిని మార్చుకోవడం అత్యవసరం - ప్రైవేట్ కు ధీటుగా పోటీ పడాలంటే ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిందే**
**- కార్మిక సంఘాలు కూడా ఉత్పాదకత పెంపుదలకు సహకరించాలి - సి అండ్ ఎండి నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్ కోసం సంస్థ ఆర్థిక స్థితిగతులపై ఉద్యోగులకు పూర్తి అవగాహన ఉండాలని సింగరేణిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో, లాభాల వాటా పంపిణీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించిన నేపథ్యంలో గురువారం సింగరేణి వ్యాప్తంగా ఉజ్వల సింగరేణి – ఉద్యోగుల పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ సీఎండీ నేనావత్ బలరాం ముఖ్య అతిథిగా మాట్లాడి కంపెనీ ఆర్థిక పరిస్థితులను, పని తీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోకపోతే కంపెనీ మనుగడ చాలా కష్టమని, పని సంస్కృతి లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కార్మికులతో పాటు కార్మిక సంఘాలు కూడా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక స్థితిగతులను ఉద్యోగులతో పంచుకున్నారు. ఇప్పటి వరకు సింగరేణి సంస్థ సాధిస్తున్న లాభాలు కేవలం బొగ్గు ఉత్పత్తి వల్లనే అని చాలామంది భావిస్తున్నారని, కానీ వాస్తవానికి బొగ్గు వల్ల వస్తున్న లాభాల కన్నా ఇతరత్ర ఫైనాన్షియల్ ఇంజనీరింగ్ వల్ల సమకూరుతున్న నిధులతోనే లాభాలు పెరిగాయన్నారు. సంస్థ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం గత నాలుగేళ్లలో అనేక విప్లవాత్మక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్థిక పరపతి గతంలో ఏఏ–గా ఉండేదని, దీనిని చక్కదిద్దడం కోసం చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు సింగరేణి సంస్థ ఏఎం స్థాయికి చేరింది అన్నారు. గతంలో సింగరేణి సంస్థ అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగేదని, ఇప్పుడు సింగరేణి సంస్థ ఆర్థిక పరపతి పెరిగినందువల్ల బ్యాంకులు వారు సింగరేణి సంస్థకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పులను తక్కువ వడ్డీలకు ఇచ్చే బ్యాంకులకు బదలాయించడం తో వడ్డీ భారం తగ్గిందన్నారు. బకాయిల వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. సింగరేణికి బకాయిలు పడిన పలు విద్యుత్ వినియోగదారులకు సింగరేణి పరపతితో తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం జరిగిందని, తద్వారా సింగరేణి సంబంధించిన బకాయిలు దాదాపు 20 వేల కోట్లు వసూలు అయ్యాయని తెలిపారు. దీనివల్ల తక్కువ వడ్డీకి విద్యుత్ సంస్థలకు రుణాలు లభించడం వల్ల కోట్లాది మంది విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిందన్నారు. కంపెనీ భవిష్యత్ కోసం చేసిన డిపాజిట్ల వల్ల వచ్చే వడ్డీ ఆదాయం రూ.900 కోట్లకు పైగా ఉంటుందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఏడాదికి సుమారు 500 కోట్ల రూపాయల లాభం సమకూరుతుందని, ఇవన్నీ కలిసి సింగరేణి సంస్థ లాభాల్లో ఉన్నట్లు కనపడుతుందన్నారు. సింగరేణి వాస్తవ ఆర్థిక పరిస్థితి తెలియక అందరూ సింగరేణి వద్ద కోట్లాది రూపాయల లాభాలు ఉంటున్నాయని భావించి తమ తమ డిమాండ్లను ముందు పెడుతున్నారని, కనీసం సింగరేణి అధికారులు ఉద్యోగుల కైనా సరే వాస్తవ పరిస్థితి తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భూగర్భంలో టన్ను బొగ్గు ఉత్పత్తికి 10000 ఖర్చు అవుతుండగా, బొగ్గు అమ్మకం ధర కేవలం 5000 లోపే ఉందని, టన్ను కు సుమారు 5000 నుంచి 6000 రూపాయల నష్టం వాటిల్లుతోందన్నారు. భూగర్భ గనుల్లో ఉన్న ఎస్ డి ఎల్, ఎల్ హెచ్ డి యంత్రాలను రోజుకు కేవలం 6 గంటలు మాత్రమే వినియోగిస్తున్నారని, కనుక నష్టాలు భారీగా ఉంటున్నాయన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా భారీ యంత్రాల వినియోగం 24 గంటల్లో కేవలం 12 గంటలు మాత్రమే ఉంటుందని, ఈ విధంగా మొత్తం మీద చూస్తే బొగ్గు అమ్మకం ద్వారా లభించే లాభాలు దాదాపు 1 శాతం కన్నా తక్కువగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక రానున్న పోటీ మార్కెట్లో నిలబడాలంటే సింగరేణి కార్మికులు యంత్రాలను పూర్తి సమయం వినియోగించాల్సిన అవసరం ఉందని, లేదంటే సింగరేణి సంస్థ మనుగడ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కార్మికులకు అన్ని విషయాలు వివరించమని ఆదేశించిన నేపథ్యంలో ఈ వాస్తవాలు వెల్లడిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధర కోలిండియా ధర కన్నా ఎక్కువ ఉండడం వల్ల చాలామంది విద్యుతేతర వినియోగదారులు సింగరేణిని వదిలి కోల్ ఇండియా బొగ్గును కొనడానికి పోతున్నారని, ఇది ఒక ప్రమాద ఘంటిక అన్నారు. కనుక సింగరేణి ఉద్యోగులంతా డ్యూటీ సమయం 8 గంటలు పూర్తిగా సద్వినియోగం చేసుకుని, యంత్రాలను పూర్తిగా వినియోగిస్తూ ఉత్పత్తులు పెంచాలని ఉత్పాదకత పెంచాలని కోరారు. కంపెనీని కాపాడుకోవాల్సిన బాధ్యత యావత్తు సింగరేణి కార్మికుల పైన అధికారులు పైన ఉందన్నారు. కార్మికులు కష్టపడటానికి సిద్ధంగా ఉంటారని, వారిని నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, చాలామంది అధికారులు టీమ్ వర్క్ గా పని చేయడం లేదన్నారు. త్వరలో కంపెనీలో ఉన్న అందరూ అధికారులతో కూడా సమావేశం నిర్వహించి వాస్తవాలు వివరించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ విభాగాలు అధికారులు కూడా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్లు గమనించానని అటువంటివారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య కార్మిక సంఘం తరపున ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను లాభాల బాటలో తీసుకెళ్లడం కోసం తమ యూనియన్ అంకితభావంతో పని చేస్తుందన్నారు. సింగరేణి సంస్థ నష్టాలు ఉన్నప్పుడు లాభాల్లోకి తీసుకురావడానికి కార్మికులంతా కలిసి యాజమాన్యంతో సహకరించారని, ఇప్పుడు కూడా అటువంటి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ (కో–ఆర్డినేషన్) ఎస్ డి.ఎం. సుభాని అధ్యక్షత వహించారు. జీఎం (మార్కెటింగ్) రవి ప్రసాద్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన విప్ ఆది

**సూర్య, వేములవాడ**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు, రావలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు. యారన్ డిపో ఏర్పాటు చేయాలని దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేస్తూ వేములవాడ కేంద్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు యారన్ డిపో మంజూరు చేస్తూ 50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..అలాగే గత కొన్ని సంవత్సరాలుగా వారి సంక్షేమం కోసం గల్ఫ్ కార్మికులు ఎదురుచూస్తున్న వాటిని నెరవేరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో మంజూరు చేయడం పట్ల, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా విధి విధానాలు విడుదల చేయడం పట్ల గల్ఫ్ కార్మికులు పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ శక్తి ఆలయంలో నిత్య హెూమం

**సూర్య, మెట్‌పల్లి**



పట్టణంలోని శ్రీ శక్తి ఆలయంలో అమ్మవారి మండపం వద్ద నిత్య హెూమం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని పలు రకాల పండ్లతో అలంకరించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి ఆలయ అధ్యక్షుడు ధ్యావనపెల్లి రాజారాం, బేతు భాస్కర్, ఉడుత శ్రీనివాస్, అన్నం నాగరాజు, సముద్రాల భానుమూర్తి, తోట ప్రసాద్, గుంటుక శ్యాం, ప్రవీణ్, ధ్యావనపెల్లి గణేష్, ప్రవీణ్, ప్రసాద్,గుజ్జేటి శ్రీనివాస్, వాసవి నరేష్, ఆడెపు శివాజీ, అరుణ్, నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య, బోయినపల్లి**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగని బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్ అన్నారు.సహజంగా ఎక్కడైనా దేవుళ్ళను పూలతో పూజిస్తారు, కానీ పూలనే దేవతగా పూజించడం ఈ బతుకమ్మ పండుగలో ఉంటుంది. ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి కేవలం తెలంగాణలో మాత్రమే ఉంది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిర్వహించుకుంటారని ఈ సందర్భంగా మండల మహిళలకు గ్రామ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, ప్రజలు, యువతీ యువకులు, పెద్ద ఎత్తున ఉత్సాహవంతంగా పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## పూలతో పుడమితల్లి పులకించేలా

**- అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మహిళలంతా భక్తిశ్రద్ధలతో అందంగా బతుకమ్మను పేర్చి... సాయంత్రం వేళ తీరొక్క పూలతో పేర్చిన ఆ బతుకమ్మను విశాలమైన ప్రదేశంలో ఉంచి కోలాటాలు ఆడారు. సింగిడిలోని రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ఊరేగింపుగా వస్తున్న ఆ ఆడబిడ్డల కోలాటాలు అలరించాయి. పండు ముసలమ్మ సైతం వీధుల్లోకి వచ్చి బతుకమ్మ ఆట ను తిలకించారు. భూదేవీ పులకించేలా సద్దుల బతుకమ్మ సంబురాలు జరిగాయి. రంగురంగుల పూలు...అగరుబత్తుల వాసనలు...ఆడబిడ్డల పట్టు చీరల మెరుపులు... ఆభరణాల ధగధగలు..అచ్చమైన ఈ పల్లెపండుగ తెలంగాణ అస్తిత్వానికే ప్రతీక. ఒక్కేసి..పువ్వేసి..చందమామ..విశాలమైన ప్రదేశంలో తొలుత వెంపలి చెట్టును నాటి...దానిపై పసుపు కుంకుమను చల్లి అనంతరం బతుకమ్మలను ఆ చెట్టు చుట్టూ చిన్నాపెద్ద తేడా లేకుండా ఒకరి చేయి ఒకరు పట్టుకొని కోలాటాలు ఆడారు. మరికొందరు చేతిలో రెండు కర్రలను పట్టుకొని కోలాటం ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో....ఒక్కేసి పువ్వేసి చందమామ...ఒక్కజాములాయే చందమామ...పసుపుల పుట్టింది గౌరమ్మా... పసుపుల పెరిగింది గౌరమ్మా... అంటూ చప్పట్లతో కష్టసుఖాలను తెలియజేసే జానపద పాటలు పాడారు. బంధాలు, అనుబంధాలు, కష్టసుఖాలను తెలియజేసే పాటలు పాడారు. పిల్లాపెద్దా కలిసి ఐక్యత, సోదరభావం, ప్రేమానురాగాలతో జరుపుకుంటారు. ఈ క్రమంలో వరుసైనవాళ్లు కాసేపు ఆటలాడుకున్నారు. పోయి రావమ్మ బతుకమ్మ ...పోయి రావమ్మా అంటూ.... మళ్ళీ ఎప్పుడు వస్తావు బతుకమ్మ... అని పాడుతూ చెరువులో వేసి మహిళలు వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు.



## ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లి గ్రామం లో దుర్గా నవరాత్రి ఉత్సవంలో భాగంగా గురువారం నేతాజీ యూత్ ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు రామగోపాలచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ మధ్య కళ్యాణాన్ని కన్నుల పండుగ జరిపించారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు తరలివచ్చి తిలకించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పండగ సంబరాలపై వరుణుడి ప్రతాపం

**- సద్దుల బతుకమ్మ సంబరాలకు ఆటంకంగా మారిన అకాల వర్షం**
**- ఒక్కసారిగా వర్షం కురవడంతో తడిసి ముద్దైన ఆడపడుచులు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సద్దుల బతుకమ్మ సంబరాలపై వరుణుడు ప్రతాపం చూపించాడు. గురువారం రాత్రి ఒక్కసారిగా అకాల వర్షం కురవడంతో బతుకమ్మ సంబరాల్లో మునిగితేలిన ఆడపడుచులు ఆగమైపోయారు. గత పది రోజులుగా ఎంతో ఉత్సాహంతో ఆశతో ఎదురు చూసిన సద్దుల బతుకమ్మ సంబరాలకు సిరిసిల్ల పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఎక్కడెక్కడినుండో స్వస్థలాలకు చేరుకున్న ఆడపడుచులు బతుకమ్మ సంబరాలకు సిద్ధమయ్యారు. కానీ సరిగ్గా ఏడు గంటల సమయంలో ఆడపడుచులంతా బతుకమ్మ సంబరాల్లో మునిగి తేలుతుండగా వర్షం ప్రారంభం కావడంతో ఆడపడుచుల ఉత్సాహంపై నీళ్లు చల్లినట్లయింది. పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ ఆడుతున్న వారంతా తలదాచుకోవడానికి చోటు లేక వర్షంలో తడిసి ముద్దయ్యారు. 15 నిమిషాల పాటు కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయం కాగా ఆడపడుచులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలో వైభవంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పట్టణ శివారులోని బతుకమ్మ సౌళ్ళ వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. మైదానాన్ని చదును చేసి బతకమ్మలాడుకోవడానికి వీలుగా ఏర్పాటు చేశారు. మైదానం మధ్యలో బతుకమ్మ ఎత్తుకున్న మహిళ విగ్రహాన్ని ప్రతిష్టించారు. రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడమే కాకుండా మహిళల కోసం సౌండ్ బాక్స్ లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. బతుకమ్మ సౌళ్ల వద్దకు వెళ్లడానికి పట్టణంలోని మూడు వైపుల నుండి మార్గాల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.





భారీ సంఖ్యలో మహిళలు, ప్రజలు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సిఐ తిరుమల గౌడ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఎత్తుగా, అందంగా పేర్చిన బతుకమ్మలకు మున్సిపల్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

తెలంగాణ ప్రజల సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో జరిగిన బతుకమ్మ వేడుకలకు ఆయన తన సతీమణి శాలిని రెడ్డి, కుమార్తె శ్రీనిక రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఆడపడుచులు ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా, పవిత్రంగా జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని ఆయన ఆకర్షించారు. ఈ సందర్భంగా అందంగా, పెద్దగా బతుకమ్మ లను తయారు చేసిన మహిళలకు బహుమతులు అందజేశారు.

**వర్షంతో కొంత విరామం**

బతుకమ్మ వేడుకలు ప్రారంభంనకు ముందు, తర్వాత వర్షం పడింది. అయినప్పటికి మహిళలు భారీ సంఖ్యలో హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.



## రతన్ టాటాకు ఘన నివాళులు

**సూర్య జగిత్యాల అర్బన్**



రతన్ టాటా మృతి దేశానికే తీరనిలోటు అని భారత్ సురక్ష సమితి నాయకులు అన్నారు. జగిత్యాల పట్టణం లోని తహసీల్ చౌరస్తా వద్ద గురువారం రతన్ టాటా మృతి నివాళిగా ఆయన చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. రతన్ టాటా మృతి దేశానికే తీరని లోటని అన్నారు. విలువలతో కూడిన వ్యాపారంతో పెద్ద బ్రాండ్‌ను సృష్టించారని, అలా సృష్టించిన సంపదను అన్ని వర్గాలకు చేరేలా టాటా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,వేముల పోచమల్లు, నరెందుల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, లక్ష్మ రెడ్డి, మాడిషెట్టి మల్లేశం, సంపత్ రావు, గదసు భుమన్న, వొద్దేపెళ్ళి మురళి, రాజేశ్వర్ రావు, కొత్తకొండ బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాల

**- మండలంలోని ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**సూర్య, మల్యాల**



తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకైన సద్దుల బతుకమ్మ వేడుకలు సందర్భంగా మల్యాల మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళ లు ఉదయం నుంచే రంగురంగుల పూలతో బతుకమ్మలను పేరించి ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం వేళ బతుకమ్మను ఒకచోట పెట్టి బతుకమ్మ ఆటపాటలు ఆడారు యువతుల దాండియా నృత్యాలు ఆదర్శంగా నిలిచాయి అలాగే తక్కలపల్లి గ్రామానికి చెందిన కోయిల లక్ష్మి రాజయ్య దంపతులు 8 ఫీట్ల బతుకమ్మను పేరించారు. అనంతరం బతుకమ్మను ఊరేగింపుగా వెళ్లి చెరువుల్లో కుంటల్లో ఎస్సారెస్పీ కెనాల లో నిమజ్జనం చేశారు మండలంలోని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న సిఐ

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం శ్రీ రాముల పల్లె గ్రామంలోని కొండమీద ఉన్న శ్రీ దుర్గా భవాని అమ్మవారిని ధర్మపురి సిఐ రామ్ నరసింహ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. దీక్ష స్వాములు అందరితో అమ్మవారి విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట గొల్లపల్లి మండల ఎస్సై చిర్ర సతీష్ ఉన్నారు. వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రాన్ని అక్షింతలు తీర్థ ప్రసాదాలు అందజేసారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 15వ వార్డ్ శివాజీవాడలో తాళం వేసిన ఇంట్లో గురువారం తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. సుమారు 3 లక్షల విలువగల ఆభరణాలు, 30 వేల నగదు పోయినట్లు బాధితులు తెలిపారు. దసరా పండుగ కోసం సొంత ఊరైన కరీంనగర్ వెళ్లిన తోట ప్రసాద్ ఇంట్లో చొరబడి గుర్తు తెలియని వ్యక్తులు నగదు, నగలు ఎత్తుకె ళ్లినట్టు బాధితుడు తెలిపాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నారు.

## ఘనంగా భవాని నామ గ్రామ సంకీర్తన,నైవేద్యాలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని రామజీ పేట్ గ్రామ నవ దుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు దుర్గ దేవి అవతారంలో దర్శనం ఇవ్వగా,ఉదయం భవాని దీక్ష స్వాములు భవాని నామస్మరణతో గ్రామ సంకీర్తన చేశారు.దేవి శరణం,అమ్మ శరణం అంటూ స్వాముల నామ స్మరణ మధ్య గ్రామం మార్మోగి పోయింది.అనంతరం రాత్రి 108 నైవేద్యాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నవ దుర్గ సేవాసమితి సభ్యులు,భవాని స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ప్రణవ్

**సూర్య, ఇల్లందకుంట**



సద్దుల బతుకమ్మ సందర్భంగా గురు వారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో మహిళలతో కలిసి ఆడి పాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలను హుజురాబాద్ నియోజకవర్గ ఆడపడుచులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, మహిళలందరూ సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటున్నారని, ఈ సందర్భంగా మహిళలకు నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహాగౌరీ అలంకారంలో శ్రీ దేవీ అమ్మవారి దర్శనం

**సూర్య వేములవాడ**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు మహాగౌరీ అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుషష్టి పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో గాయత్రి జపం, చండీ హెూమం, గాయత్రి హవనాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి వద్ద దుర్గాష్టమి సందర్భంగా శ్రీ చండీ కలశ ప్రతిష్ట, చండీ హవన కార్యక్రమాలు జరిగాయి. రాత్రి మహిషాసుర మర్దిని అమ్మవారికి మహా పూజ నిర్వహించారు.

## అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణం బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రామ రామ రామ రామ ఉయ్యాలో, రామ శ్రీ రామ ఉయ్యాలో, ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములాయే సంద మామ అంటూ మహిళలు బతుకమ్మ పాటలతో పట్టణ పుర వీధులు మార్మోగి పోయాయి.స్థానిక బస్టాండ్‌లో మహిళలు బృందాలు గా ఏర్పడి బతుకమ్మ పాటలపై నృత్యాలు చేశారు. అనంతరం పెద్ద చెరువు వద్దకు ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు. మున్సిపల్ అధికారులు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల**



నియోజకవర్గ ప్రజలకు దుర్గామాత ఆశీస్సులు ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.కోరుట్ల మండలం లోని జోగినపల్లి, పైడిమడుగు, మాదాపూర్ గ్రామాలలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన అమ్మవారి మండపాలలోని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా దీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు బల్వంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆసిరెడ్డి రాజేశం,చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చన్న,బిట్కు సహదేవ్, సైదు,గంగాధర్, రాజకుమార్, శ్రీనివాస్, అంబేద్కర్,రాజేష్,శ్రీను,మరిపల్లి జనార్ధన్,నక్క నరసయ్య,నాయిని ప్రసాద్, వాసం రాజేష్,ఆసిరెడ్డి చందు,మేళ్ల కొమురయ్య,దాసరి రాజం,ఇమ్మడి మల్లేశం,బండి తిరుపతి,గరిపెల్లి గంగాధర్,మిట్టపల్లి తిరుపతి, ఒల్లెపురాజం, అబిద్ పాషా,తదితరులు ఉన్నారు.

## గల్ఫ్ కార్మికుల ఏడ్ల నాటి శ్రమకు శ్రమకు ఫలితం దక్కింది

**సూర్య మేడిపల్లి**



గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి అండగా జి ఓ నెంబర్205,206లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయటం పట్ల పల్లెలలో నివసించే గల్ఫ్ కార్మికుల గురువారం రోజు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మన్నెగూడెం గ్రామంలో టీపీసీ గల్ఫ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి,గల్ఫ్ జె ఏ సీ ప్రెసిడెంట్ గుగ్గిళ్ళ రవి గౌడ్ లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల యేండ్ల నాటి కష్టాలకు పరిష్కారం దొరికిందని,ఈ విజయానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం కారణం అని అన్నారు. ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్,మంత్రి పొన్నం ప్రభాకర్ ల ప్రత్యేక చొరవతో కల నెరవేరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి భూమేష్,నరసింగరావు,గొడిసి మహిపాల్,కొత్తపల్లి నాగయ్య,మాజీ సర్పంచ్ భూమయ్య, తేలు రాజేందర్,కొత్తపెల్లి మహేష్,వడ్లకొండ గోవర్ధన్,ఆర్మూర్ శ్రీను,బొబ్బల మహేష్,బొమ్మకంటి సాయిరాంలు పాల్గొన్నారు.

# ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ..

## - మది నిండా.. పూల పండుగ

## - వెళ్లిరా గౌరమ్మ.. మళ్ళీ రావమ్మా

## - అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఏడు రోజులపాటు చిన్న బతుకమ్మలను పేర్చి ఆడిపాడిన మహిళలు పెద్ద బతుకమ్మ వేడుకల కోసం ఒక రోజు ముందు నుంచే రంగురంగుల పూలను సేకరించారు. గురువారం మహిళలు వేకువ జామునే లేచి తీరొక్కపూలను సేకరించి తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి బతుకమ్మలను పేర్చారు. అనంతరం గౌరమ్మలకు ఇంట్లో పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలోని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకత ఉండటంతో అత్తారింట్లోని ఆడపడుచులు సొంత ఊరికి చేరుకొని కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రత్యేక తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు,యువతులు, చిన్నారులు భక్తి శ్రద్ధలతో కూడళ్ల వద్ద విద్యుత్తు కాంతుల మధ్య బతుకమ్మలను ఉంచి ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ, కోలాటం ఆటపాటలు ఆడి పాడారు. నృత్యాలు చేస్తూ అబ్బురపరిచారు. బతుకమ్మ ఆటపాటలతో గ్రామాలు మారుమ్రోగాయి. మహిళలు తమను గౌరీదేవినే కాపాడుతుందని పాడి పంటలు సమృద్ధిగా పండే విధంగా, కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా జీవించే విధంగా, గౌరమ్మ దేవి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. ప్రత్యేక అధికారులు బతుకమ్మ సంబరాల కోసం గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆట స్థలాలను చదును చేసి తదితర వసతులను కల్పించారు. గ్రామాల్లోని కుంటలు ,చెరువులు, హుస్సేన్ మియావాగు, మానేరు నదిలో నిమజ్జనం చేశారు. వెళ్లిరా గౌరమ్మ మళ్ళీ రావమ్మా అంటూ నిమజ్జనం చేస్తూ బతుకమ్మ తల్లిని వేడుకున్నారు.

# రతన్ టాటా కు ఘన నివాళి

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణం లో టాటా ఏ. ఐ.జి. లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ ఈ దేశం మరో దేశభక్తున్ని కోల్పోయింది అని,ఈ దేశం తన కొడుకుని కోల్పోయిందని,ఎన్నో కష్ట సమయాల్లో ఈ భారతదేశానికి వెన్నుదన్నుగా నిలిచి తన సంపదనంతా ధారపోసి ఈ దేశాన్ని కాపాడిన మహనీయుడు రత్ న్ టాటా అన్నారు. కరోనా కష్ట సమయాల్లో నేనున్నానని ముందుకు



వచ్చి,తన సంపాదనంతా ఇస్తానని ప్రకటించిన మహనీయుడు రతన్ టాటా అని,ఎన్నో రంగాల్లో రాణించి ప్రతి రంగాన్ని ఈ దేశం కోసమే అని, సేవా కార్యక్రమాల ద్వారా అందించాడు అని ఆయన అన్నారు.తను సంపాదించిన సంపాదనలో ప్రతి సంవత్సరం 60 శాతం యూనివర్సిటీలు, విద్యాలయాలు చారిటీలు ఎంతోమంది పేద విద్యార్థులు చదివించి ఉన్నత శిఖరాలకు చేర్చిన మహనీయుడు అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వాయిస్ కాల్ ఎస్సై సుదీర్ రావు, మునిసిపల్ ఇంజనీ ర్ ప్రసాద్,నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి ,గుర్రం మహేందర్ గౌడ్ ,మ్యాకల రమేష్ ,దివాకర్ రెడ్డి ,ఎలిగేటి అనిల్ ,గట్టు అనిల్ ,బొడగం శ్రీకాంత్ ,మహేంధర్ ,అంబల్ల సంజీవ్ ,ప్రేమ్ కుర్మ ,శ్రీనివాస్ పాల్గొన్నారు.





# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి / పెద్దపల్లి రూరల్**





# చెట్టును ఢీకొని యువకుని మృతి

## - పండగ పూట విషాదం

**సూర్య కోరుట్ల టౌన్..**

మండలంలోని కిషన్ రావు పల్లె వద్ద చెట్టును ఢీకొని యువకుని మృతి సంఘటన గురువారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన కడకుంట్ల సుభాష్ కుమారుడు



సాయిరాం(27) మూడు రోజుల క్రితం పండగ సెలవుల నిమిత్తం ముంబై నుండి కోరుట్ల కి వచ్చాడు.గురువారం యువకుడు తన ద్విచక్ర వాహనంపై ఐలాపూర్ వెళ్లి తిరిగి కోరుట్ల కు వస్తుండగా కిషన్ రావు పల్లె వద్ద చెట్టును ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా సాయిరాం మృతితో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అనారోగ్యంతో మాజీ జెడ్పిటిసి మృతి

## - పండుగ పూట విషాదఛాయలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ జెడ్పిటిసి కొక్కిస రవీందర్ గౌడ్ (57) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. రవీందర్ గౌడ్ ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం మూడంచెల విధానాన్ని తీసుకొచ్చిన 1996 లో టిడిపి జెడ్ పి టి సి అభ్యర్థిగా రవీందర్ గౌడ్ ఘన విజయం సాధించారు. గతంలో 1987 వరకు పంచాయతీ సమితి, 1996 ముందు సర్పంచ్, ఎంపీపీ రెండంచెల విధానమే ఉండేది. టిడిపి ప్రభుత్వ హయాంలో మూడంచెల విధానాన్ని ప్రారంభించిన కొత్తలో మొదటి మండల జెడ్పిటిసి గా రవీందర్ గౌడ్ కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలకు సుపరిచితుడు. మండలంలో చిన్న,పెద్ద, కులమతాల తారతమ్యం లేకుండా అందరితో అన్న, తమ్ముడు, బాబాయ్ అంటూ అందరితో ఆప్యాయతంగా,కలిమిడిగా వ్యవహరించేవాడు. రవీందర్ గౌడ్ మృతితో గ్రామంతో పాటు మండల ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. మండలంలో ఏ నోట విన్న రవీందర్ గౌడ్ మృతి పట్లనే చర్చ జరుగుతుంది. రవీందర్ గౌడ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు రవీందర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవీందర్ గౌడ్ కు భార్య రమ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# బడాఖాన విందు వద్దు - రూ.33 వేల కోట్ల బకాయిలు చెల్లిస్తేనే ముద్దు

**సూర్య, సెంటినరీ కాలనీ**



బడాఖాన విందు వద్దు - రూ.33 వేల కోట్ల బకాయిలు చెల్లిస్తేనే ముద్దు అని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్) ఆర్జీ-3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సామూహిక భోజనాల పేరుతో కార్మికుల దృష్టి మరలచే ప్రయత్నం చేస్తుందని, సింగరేణి కార్మికులు బొగ్గు గనుల, డిపార్ట్మెంట్ల వద్ద కార్మికులే " దసరా నవరాత్రులు" ఘనంగా జరుపుకొని "విందు భోజనాలు" ఏర్పాటు చేసుకునే సాంప్రదాయం ఉందని, కాబట్టి " విందు" పేరుతో కార్మికుల కష్టార్జితంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని కావున సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్-బిఎంఎస్, బడాఖానా విందును వ్యతిరేకిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే " 33 వేల కోట్ల బకాయిలు" సింగరేణికి చెల్లించాలని, సంస్థకు మరియు కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించాలని, " రూ.33 వేల కోట్ల బకాయిలు ," సింగరేణికి చెల్లిస్తే బ్యాంకులో డిపాజిట్ చేసుకున్న ప్రతి సంవత్సరం రూ.3000 వేల కోట్ల వడ్డీ రూపంలో వస్తుందని అన్నారు. అందులో 33 శాతం కార్మికుల వాటా బోనస్ గా సుమారు రూ.900/- కోట్లు వస్తుందన్నారు. అంటే ప్రస్తుతం కార్మికుల వాటా గా వస్తున్న బోనస్ కు అదనంగా ప్రతి కార్మికుడికి కనీసం "రెండు లక్షల" రూపాయల లాభాల వాటా బోనస్ వస్తుందని అన్నారు. ఈ విషయాన్ని గుర్తింపు మరియు ప్రాతినిత్య సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టీయూసీ ప్రభుత్వంతో కలిసి కార్మికులను మోసం చేస్తున్నారని, కావున బిఎంఎస్ ఈ విందు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తుందని అన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడారు. మహిళలు, చిన్నారులు నూతన దుస్తులు ధరించి బతుకమ్మలను పట్టణ శివారు చెరువుల్లో నిమజ్జనం చేశారు. చిన్నారులు బతుకమ్మల శోభా యాత్ర ఎదుట టపాసులు పేల్చి ఉత్సాహంగా ఆడి పాడారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన పిండి వంటలు, స్వీట్లు ఒకరికొకరు పంచుకున్నారు. జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు, మోతె చెరువు, వాణి నగర్ లో కాలువ వద్ద, హస్నాబాద్ చెరువు, లింగంపేట్ చెరువు, ధరూర్ కేనాల్ వద్ద అధికారులు బతుకమ్మ ఘాట్ లు నిర్మించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.



